జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 30-5-2025 పేజీలు : 6

# వరికి మద్దతు కొంతే



పెద్దపల్లి : కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది నెల ముందుగానే పంటలకు మద్దతు ధరలను ప్రకటించింది. ఏటా జూన్‌లో మద్దతు ధరలు ప్రకటించేది. ఈ సారి మే నెలలోనే ప్రకటించింది. ఏటా సాగు ఖర్చు పెరుగుతుండగా, కేంద్ర ప్రభుత్వం పత్తికి మినహా మిగతా పంటలన్నింటికీ గత ఏడాదితో పోల్చితే ధరలను తక్కువగా పెంచింది. పెట్టుబడి వ్యయం మాత్రం గత ఏడాదితో పోల్చితే పెరిగింది. గత ఏడాది వరికి రూ.117,కందికి రూ.550,నువ్వులకు రూ.632, పొద్దుతిరుగుడు రూ.520,పెసరకు రూ.124 పెంచగా,ఈఏడాది వరికిరూ.69,కందికి రూ. 450,నువ్వులకు రూ.579, పొద్దుతిరుగుడుకు రూ.441, పెసరకు రూ.86 మాత్ర మే పెంచింది. పత్తికి మాత్రం గత ఏడాది రూ.501 పెంచగా, ఈ ఏడాది రూ.589పెంచింది. పెట్ట పంటలకు ఆశించినస్థాయి మద్దుత ధర పెరగపోయి నా, కొంత ఫరవాలేదని,వరి మద్దతు ధర పెంపులో మాత్రం అన్యాయం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం సన్నరకం ధా న్యానికి మద్దతుధర ప్రకటించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం రూ.500బోనస్ ఇస్తోంది.ఉమ్మడి జిల్లాలో వరి, పత్తి అధికంగా సాగవుతోంది. కంది, వేరుశనగ, తదితర పంటలు చాలా తక్కువ విస్తీర్ణంలో సాగవుతాయి. నువ్వులు, పెసలు, పొద్దుతిరుగుడు, మినుములు లాంటి పంటలు నామమాత్రంగా సాగవుతాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీజన్‌కు సుమారు 12.66లక్షల ఎకరాల్లో వరి సాగవుతుంది. సాగునీటి వనరులు అందుబాటులో లేనిప్రాంతాల్లో వానాకాలంలో సన్న రకాలు పండించేది 25 శాతమే. మిగతాదంతా దొడ్డు రకమే. ఆయకట్టు ప్రాంతాల్లో మాత్రం అధికంగా సన్నాలు సాగవుతుంటాయి.

- పంటలకు మద్దతు ధరపెంచిన కేంద్ర ప్రభుత్వం - వరికి రూ.69 మాత్రమే పెంపు - పత్తికి రూ.589,కందికి రూ.550, నువ్వులకు రూ.579 పెంపు

### ప్రతి నిరుపేదకు ఇల్లు అందించడమే
# ప్రభుత్వ లక్ష్యం

- గత ప్రభుత్వం 15 సంవత్సరాలలో ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు
- విడతలవారీగా నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

4 లో..

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 29: ప్రతి నిరుపేదకు ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం ఎలిగేడు మండలం బురహాన్ మియా పేట, సుల్తాన్ పూర్, నర్సాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి ఎమ్మెల్యే ముగ్గుపోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.



# నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలి

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి




2 లో..

# నిర్ణీత పరిధి సమయంలో ఇల్లు నిర్మించుకోవాలి

## కోనరావుపేట మామిడిపేల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు ముహూర్తం

**కోనరావుపేట:మే. 29(ప్రజా జ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పునాది పడింది మండల కేంద్రంలోని కోనారావుపేట మామిడిపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో కంటే లాస్య బొల్లె ప్రేమల పొన్నం తిరుపతి తాటకర్ల నవీన ఇళ్లకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తూచా తప్పకుండా కట్టుబడి ప్రతి హామీ నెరవేస్తుందని తెలిపారు పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయ%శీ%గా సంక్షేమ పథకాలను అమలు చేశామని మాట్లాడారు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని అన్నారు ఇందులో హౌసింగ్ డిఈ రాజ్ కుమార్ ఏఈ సాయి ప్రసన్న తహసిల్దార్ ఎంపీడీవో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్ మామిడిపల్లి ఉపసర్పంచ్ రామ్ రెడ్డి సాగర్ ప్రేమ్ చంద్ రాములు సంజీవరావు ప్రభాకర్ మల్లారెడ్డి వేణు మాజీ ఎంపిటిసి నరసింహా చారి నాయకులు చందనగిరి





గోపాల్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలి

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి




**గోదావరిఖని , మే 29 (ప్రజా జ్యోతి):**
నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని కేంద్ర శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.గురువారం కోలిండియా,సింగరేణి పై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి,బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పెంచి వినియోగదారులను నిలుపుకోవాలని,నూతన గనులను సాధించుకోవడానికి కృషి చేయాలని సూచించారు.పని సంస్కృతిలో మార్పునకు కార్మిక సంఘాల సహకారం తీసుకోవాలన్నారు.రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్ కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది.ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది.ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు,నాణ్యత,సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు,వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది.కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సింగరేణి తరపున సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరాం హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలోపాల్గొన్నారు.ఎన్.బలరాం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి,భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల వేతనాలు,సంక్షేమ కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు.ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని,పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు.ఉత్పత్తి ఖర్చు తగ్గించడానికి సింగరేణి అధికారులు,బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలిస్తుందని,కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు.వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా దృష్టి పెట్టాలన్నారు.బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని,ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని,అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు.కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును,సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం),ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్),కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి, పా),ఈడీ ఎస్డీఎం.సుభాని పాల్గొన్నారు.

# నిత్యజీవితంలో యోగా ఒక బాగం కావాలి





**కోనరావుపేట:మే. 29(ప్రజా జ్యోతి):**
ప్రతి వ్యక్తి జీవితంలో యోగా ఒక బాగం కావాలని ఆయుర్వేదడాక్టర్ కళ్యాణి అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో ఒకేభూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా కార్యక్రమంలో బాగంగా యోగా పైశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 21యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం పదో అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా 25 రోజుల పాటు దశాబ్ది వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.ఇందులో బాగంగా ప్రతి రోజూ యోగాపై శిక్షణ కార్యక్రమాలు నిపుణులచేఅందిస్తున్నామని. వాటిని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో యోగా ఇన్స్ట్రక్టర్లు అశోక్. పుష్పలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా లోకమాత పుణ్య శ్లోకరాణి అహల్యబాయి 300 వ జయంతి

**కరీంనగర్ బ్యూరో, మే 29, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పట్టణం పశ్చిమ జోన్ బిజెపి కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో మహాశక్తి ఆలయంలో లోకమాత పుణ్య శ్లోక రాణి అహల్యాబాయి 300 జయంతి వారోత్సవాలలో భాగంగా హారతి అలాగే పూజారులతో సంపర్క్ అభియాన్ నిర్వహించారు.



అనంతరం పూజారులను ఘనంగా సన్మానించారు. మొదటగా అమ్మవారి గుడిలో ముందు పూజలు హారతి అందించారు. అలాగే పూజారులు అభియాన్ లో భాగంగా రాణి అహల్యాబాయి గురించి వివరించారు. జాడి బాలారెడ్డి మాట్లాడుతూ రాణి అహల్యబాయి 300 వ జయంతికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నది అన్నారు. స్త్రీలను గౌరవించే విధంగా ఉపదేశించారని అసమానతలు తొలగించే విధంగా ఉపన్యాసాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్షన్ కన్వీనర్ బండ రమణారెడ్డి, పెద్ది వేణుగోపాల్ ,బూత్ అధ్యక్షులు తిరుమలరెడ్డి, విష్ణు ప్రసాద్ రావు ,ఓదెల చందర్, మాధవరెడ్డి,బండ రాకేష్ నాంపల్లి శంకర్, దుర్గం మోహన్, మోహన్, ఇతర భక్తులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పై అవగాహన సదస్సు

**చొప్పదండి, మే 29 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలో గురువారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే రైతులు మంచి ఆదాయం పొందవచ్చునని తెలిపారు. అంతర్ పంటల ద్వారా కూడా ఆదాయం




పొందవచ్చునని, ఆయిల్ పామ్ తోటల్లో నాలుగు సంవత్సరాల తర్వాత దిగుబడి ప్రారంభమవుతుందని అన్నారు. పామ్ తోటలలో అంతర పంటగా పాక్షిక నీడ అవసరమయ్యే కోకో, వక్క పంటల ద్వారా కూడా అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు ప్రారంభించిన రైతులను లోహియా ఎడిబుల్ ఆయిల్, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమ్యశ్రీ, లోహియా డిప్యూటీ మేనేజర్ హరీష్, ఫీల్డ్ అధికారి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**రెండవ విడుతలో మిగిలిన అర్హులకు ఇండ్లు కల్పిస్తాం**

**ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురాం రావు**

**జమ్మికుంట,మే29( ప్రజాజ్యోతి ):** ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో



అవకతవకలు జరిగాయని ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టా రీతిగా డబ్బులకు అమ్ముడు పోయి ఇండ్ల జాబితాను తయారు చేశారని జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ మహిళలు ఆరోపణలు చేయడం సరైనది కాదని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమనేని పరుశురాం రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికైనా ఇండ్లు ఇచ్చారా లేదా సంక్షేమ పథకాలలో ప్రతి ఒక్క లబ్ధిదారుడు లబ్ధి పొందాడా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవానికి ఒక సొంతింటి కల నెరవేరాలని ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా అర్హులకి,పేదలకి ఇల్లు ఇచ్చే క్రమంలో మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు చేసి ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చారని, కొందరు జీర్ణించుకోలేని ఇతర పార్టీ నేతలు మహిళలను రెచ్చగొట్టి వారిని రోడ్డు ఎక్కే విధంగా చేసి వెనుక ఉండి నడిపిస్తున్నారు అని వారు మండిపడ్డారు.. మహిళలు ఆలోచించాలి ఎవరు ఎన్ని చెప్పినా మీ ముందు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుంది.. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ఎవరైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అవకతవకలకు పాల్పడిన డబ్బులు తీసుకొని అనర్హులకు ఇండ్లను అందించిన ఎంపిక చేసిన వారిపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు కింద తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్

**కొనరావుపేట: మే.29(ప్రజా జ్యోతి):** వరి పంటకు మరియు 14 రకాల



వాణిజ్య పంటలకు మద్దతు ధర పెంచినందుకు కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జింక వెంకటి బోయిని నరసయ్య కస్తూరి జైహింద్ రెడ్డి యాస శంకర్ కాసర్ల శ్రీనివాస్ కస్తూరి రాజేందర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అవకతవకలు

**అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మళ్లీ చేపట్టాలి**

**ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన మహిళలు**

**జమ్మికుంట, మే 29 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



విడుదల చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితాలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ నాయకులు తమ ఇష్టానుసారంగా తమ బంధుమిత్రులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చేశారని జమ్మికుంట ఎంపీడీవోకి మడిపల్లి గ్రామానికి చెందిన మహిళలు వినతిపత్రం అందజేశారు.. మడిపల్లి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జమ్మికుంట ఎంపీడీవో కు అవకతవకాలపై వివరించి తిరిగి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని గతంలో ఎంపిక చేసిన జాబితాను రద్దు చేస్తూ అధికారులే స్వయంగా పర్యవేక్షణ చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు..

### పంచాయతీ నిధుల దుర్వినియోగంపై

# విచారణకు ఆదేశించిన డిపిఓ

**సమాన స్థాయి హెూదా ఉద్యోగితో విచారణ ఎలా సాధ్యం-అధికారులపై విచారణ సరే.. నిధుల రికవరీ ఎక్కడ..?**

**అధికారుల తీరుపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం.-ఆర్టిఐ కార్యకర్త జవ్వాజి అనిల్**



**ఇల్లందకుంట,మే29( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామపంచాయతీ లో ప్రత్యేక అధికారుల పాలన కాలంలో నిధుల దుర్వినియోగం జరిగిందని 21న ఫిర్యాదు చేయగా సమగ్ర విచారణ జరిపి ఏడు రోజుల్లో పూర్తి నివేదికను అందించాలని ఇల్లందకుంట ఎంపీఓ కి ఆదేశాలు జారీ చేయడంపై ఆర్టిఐ కార్యకర్త జవ్వాజి అనిల్ అసహనం వ్యక్తం చేశారు.. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనిల్ మాట్లాడుతూ సిరిసేడు గ్రామ పంచాయతీ లో గతంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి దాసరపు అంకూస్, ప్రత్యేక అధికారిగా వచ్చిన ఎంపీవో వెంకటేశ్వర్లు నిధుల దుర్వినియోగానికి పాల్పడారని ఈ నెల 21న కలెక్టర్ పమేలాసత్పతి కి, డీపీవో కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయగా డిపిఓ విచారణకి సకాలంలో స్పందించి నిధుల దుర్వినియోగంపై నివేదిక ఇవ్వాలనడంలో సంతోషం వ్యక్తం చేస్తున్నామని, అయినప్పటికీ సమాన స్థాయి హెూదా కలిగిన ఎంపీఓ రాజేశ్వర్ రావు ని మళ్లీ విచారణకు పంపడం ఏంటని ప్రశ్నించారు... ఎంపీ ఓ వెంకటేశ్వర్లు బదిలీ అయిన తర్వాత అతని స్థానంలో ఎంపీ ఓ రాజేశ్వరరావు ఆరు నెలలు పని చేశాడని కాబట్టి ఎంపీ ఓ స్థానంలో ఉన్నత అధికారులని నియమించి విచారణ జరపాలనిడిమాండ్ చేశారు... విచారణలో దుర్వినియోగం జరిగినట్లు రుజువైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటూ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు..

**అధికారులపై విచారణ సరే.. నిధుల రికవరీ ఎక్కడ.:**

**ఆర్టిఐ కార్యకర్త జవ్వాజి అనిల్:**గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పరిపాలనలో నిధులు పక్కదారి పడుతున్నట్లు నిధుల దుర్వినియోగం జరుగుతున్నట్లు గ్రామస్తులు ఇచ్చే ఫిర్యాదులకు



ఉన్నత అధికారులు విచారణ చేపట్టి నివేదికలు తయారు చేసినప్పటికీ అసలు నిందితులపై చర్యలు తీసుకోవడం లేదు ఏంటని ఆర్టిఐ కార్యకర్త జవ్వాజి అనిల్ ప్రశ్నించారు.. ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి గ్రామంలో గత పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి తో పాటు ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన ఎంపీ ఓ వెంకటేశ్వర్లు కలిసి 81వేల రూపాయలు గ్రామపంచాయతీ భవన మరమ్మతులు చేపించకుండానే చేపించినట్లు కార్యదర్శి భర్త పేరు మీద చెక్కు డ్రా చేసినట్లు గ్రామస్తులు ఆగస్టు2024 న ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన డి ఎల్ పి ఓ శ్రీనివాస్ నిధుల దుర్వినియోగం జరిగింది నిజమే అని బట్టబయలు చేసినప్పటికీ ఎందుకు డబ్బులను రికవరీ చేయలేకపోతున్నారని గుర్తు చేశారు.. అదే ఎంపీఓ వెంకటేశ్వర్లు సిరిసేడు గ్రామంలో కార్యదర్శి అంకూస్ తో కుమ్మక్కై ఇక్కడ కూడా నిధుల దుర్వినియోగానికి పాల్పడినాడని ఆరోపించారు.. ఎంపీ ఓ వెంకటేశ్వర్లు ఎక్కడ పని చేసిన కార్యదర్శుల మనసును మార్చి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నప్పటికీ అతనిని సస్పెండ్ చేయకుండా నిధులను రికవరీ చేయకుండా అధికారులు ఎందుకు మద్దతు తెలుపుతూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు.. తూ.. తూ. మంత్రంగా విచారణ చేపట్టి అధికారులకు అండగా ఎందుకుంటున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.. సిరిసిడిలో జరిగే విచారణలో ఇలాగే తూతూ మంత్రంగా విచారణ చేపట్టి నిధుల రికవరీ చేయకుండా అధికారులను సస్పెండ్ చేయకుండా ఉన్నట్లయితే కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు..

## గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని విధుల నుండి తొలగించాలి

**- మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు రేనుకుంట్ల కుమార్**

**జమ్మికుంట, మే29( ప్రజాజ్యోతి ):** తెలంగాణ గురుకుల సొసైటీ సెక్రటరీ అలుగు వర్షిని ని విధుల నుండి తొలగించాలని మాదే హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ డిమాండ్ చేశారు.. జమ్మికుంట పట్టణంలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గురుకుల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ఓ సమావేశంలో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు టాయిలెట్లు శుభ్రం చేస్తే తప్పేంటి అని వారి రూమ్ లు వారే క్లిన్ చేసుకోవాలని, బట్టలు వారే ఉత్కోవాలి ఎవరు వచ్చి చేసేవారు లేరని ఎవరిది వారే పనులు చేసుకోవాలని అనడంపై మండిపడ్డారు.. వారేమైన పై కులం నుండి వచ్చారా అని విద్యార్థుల పట్ల అవమాన కరంగా మాట్లాడిన గురుకులాల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ని విధుల నుండి తొలగించాలని అన్నారు. ఎస్సీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి కాబట్టే సెక్రటరీగా అధికారంలో ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని



విద్యార్థులకు సరైన సదుపాయాలని కల్పించాల్సిన బాధ్యతయుతమైన అధికారంలో ఉండి విద్యార్థులపై చిన్న చూపు చూడడంపై ఆంతర్యం ఏంటో తెలపాలని అన్నారు.. ఒక్కొక్క విద్యార్థిపై లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వాలు గురుకుల పాఠశాలలను నిర్వహిస్తుంటే వచ్చిన డబ్బులను ఏం చేస్తున్నారని విద్యార్థులు కావలసిన సదుపాయాలను కల్పించకుండా నిధుల దుర్వినియోగం చేసే అధికారులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి విద్యార్థులను ఎవరి పనులు వాళ్ళు చేసుకోవాలని అనడంపై ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు.. ఎస్సీ గురుకుల పాఠశాలలకు సెక్రటరీగా ఎస్సీ అభ్యర్థిని అధికారిగా నియమించాలని మాదిగ హక్కుల దండోరా సభ్యులు డిమాండ్ చేశారు.. ఇకనైనా గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించే అధికారులు ప్రభుత్వం వెచ్చించే లక్షల రూపాయలకు తగ్గట్టుగా సదుపాయాలను విద్యార్థులకు ఏర్పాటు చేయాలని, అంతేతప్ప వచ్చిన నిధులను స్వాహా చేస్తూ విద్యార్థులు కనీస సౌకర్యాలు లేకుండా చేసే అధికారులపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు..

# సరైన సమయంలో అసాధారణ నిర్ణయాలే మోదీ ఘనత

**-మద్దతు ధరలు పెంచడం గొప్ప నిర్ణయం..-అన్నదాతలకు అండగా బిజెపి ప్రభుత్వం..**

**-ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం..**



పెద్దపల్లి జిల్లాప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 29: సరైన సమయంలో అసాధారణ నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని అభివృద్ధిబాటలో ప్రధాని నరేంద్రమోదీ నడిపిస్తున్నారని భారతీయ జనతా పార్టీ నేతలు పేర్కొన్నారు. 2025-26 యేడాదికిగానూ వివిధ పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతూ కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. దీనిలో భాగంగా గురువారం పెద్దపల్లిలోని జెండాకూడలి వద్ద నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఖరీఫ్ పంటల ఎంఎస్పిని ఖర్చు కంటే 50శాతం అధికంగా ఇవ్వాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. దీంతోపాటు రుణాలపై వడ్డీ రాయితీ కూడా రైతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేశంలో 7కోట్ల 75లక్షలకు పైగా కెసిసి ఖాతాలున్నాయన్న వారు, వ్యవసాయానికి సంస్థాగత రుణ ప్రవాహాన్ని కొనసాగించడంలో ఈ మద్దతు చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. ఉత్పాదకతను పెంచడానికి, చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కీలకంగా మారుతుందన్నారు. 2014లో కెసిసి ద్వారా రూ.4కోట్ల 26లక్షలకోట్ల రుణాలివ్వగా, 2024నాటికి అది రూ.10లక్షల 5లక్షలకోట్లకు పెరిగిందని వివరించారు. దీని ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలు పొందడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి సహాయపడుతుందని రాకేష్, రమేష్ స్పష్టం చేశారు. అనంతరం రైతులకు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పొల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, యాంసాని వేణు, రాజం మహంతకృష్ణ, ఉప్పు కిరణ్, సబ్బు మల్లయ్య, బోలవేన సురేందర్, రాజు, గాదాసి సతీష్, సంపత్, మధు, పోగుల రాజు, బొడ్డుపల్లి అంజి, రెండ్ల వేణు, పడాల శీను, బొడ్డుపల్లి కుమార్, శివ, సాయి, అంజి, హరీష్, సతీష్, భోగ గణేష్, అనిల్, సురేష్, ఉదయ్, సుమంత్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- గత ప్రభుత్వం 15 సంవత్సరాలలో ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు**

**- విడతలవారీగా నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 29: ప్రతి నిరుపేదకు ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం ఎలిగేడు మండలం బురహాన్ మియా పేట, సుల్తాన్ పూర్, నర్సాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి ఎమ్మెల్యే ముగ్గుపోసి భూమి పూజ చేసి పనులు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...పెద్దపల్లి నియోజకవర్గంలోని 6 మండలాలలో నీ ఆరు గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని 3500 ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యాయని ప్రస్తుతం 2000 పై చిలుకు ఇళ్లకు ఎలిగేడు,, జూలపల్లి, సుల్తానాబాద్, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి, మండలాలలో ఇళ్ల నిర్మాణానికి మంజూరి తీసుకోవడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇండ్లను అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. 15 రోజులలో నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో ఇందిరమ్మ గృహాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. 5 లక్షల రూపాయలను విడతల వారీగా అందిస్తామని 400 ఎస్ఎఫ్టి తగ్గకుండా 600 ఎస్ఎఫ్టి పెరగకుండా గృహాలను నిర్మాణం చేసుకోవాలని తగ్గిన పెరిగిన బిల్లులు వచ్చే పరిస్థితులు లేవని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఇల్లు ఇచ్చిన పాపాన పోయిన దాఖలాలు లేవని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో ప్రతి నిరుపేదకు ఇల్లు అందించారని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం నిరుపేదలకు ఇల్లు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో నియోజక వర్గంలో 14 నుండి 15 వేల వరకు ఇళ్లను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడే అంటరానితనం నిర్మూలన కార్యక్రమం

**తహసిల్దార్ జగదీశ్వర్ రావు**



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 29:కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎద్దులాపూర్ గ్రామంలో మే 30 శుక్రవారం రోజున అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ జగదీశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికా రులు తదితరులు హాజరుకావాలని ఆయన కోరారు.

# శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలి

**కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 29: శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికా రులు నిర్లక్ష్యం గా వ్యవహ రించ కుండా నిరంతరం అప్రమ త్తంగా వుండా లని రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం రోజున కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్ఫూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించాలని సూచించారు. తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్లు తెరవాలని, చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, బాధ్యయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.